# A.S.D. GOVT. DEGREE COLLEGE FOR WOMEN
## ( AUTONOMOUS)

Kakinada
E.G.Dt. (A.P.) - 533 002
(NAAC 'B' Grade - Cycle II )

**PROCEEDINGS OF THE**
**TWO DAY NATIONAL SEMINAR**
**(UGC sponsered)**

**15-16 Sept 2017**

# పురోగామి కవిత్వం – విభిన్న ప్రక్రియలు, అభివ్యక్తి రీతులు

నిర్వహణ

## తెలుగు విభాగము

సంపాదక వర్గము
డా॥ డి. రత్నగిరి ఉష, ప్రిన్సిపాల్
కె. మాధవి
కె. సూర్య నారాయణ శర్మ

No part of this work may be reproduced, stored in a retrieval system, or transmitted in any form or by any means, electronic, mechanical photocopying, recording or otherwise, without the prior written permission of the copyright owner and the publishers.

**First Edition 2017**
**© The Author**
**All rights reserved**
**ISBN: 978-93-83729-74-6**

**Published by**
**Sucharitha Publications**
8-21-4,Chinna Waltair
Visakhapatnam- 530 017, Andhra Pradesh (India)
Email:drtvramana@gmail.com

**Typeset and Design by**
**SS Xerox, Visakhapatnam**

**Printed in India at**
**Sucharitha Educational and Research Institute**
**Visakhapatnam**

# విషయ సూచిక


| క్రమ సంఖ్య | శీర్షిక | పుట సంఖ్య |
|---|---|---|
| 1 | త్రిపురనేని రామస్వామి చౌదరి తిరుగుబాటు : **డా॥జి.వెంకట లాల** | 1 |
| 2 | ఆధునిక చారిత్రక మహాకావ్యం ఆంధ్రప్రతిష్ఠ : **డా॥డి.కె. గాయత్రి** | 5 |
| 3 | విశ్వనాథ వారి ఆంధ్రాభిమానం: **విల్లూరి అప్పల సత్యనారాయణ** | 10 |
| 4 | బోయి భీమన్న కవిత్వం – పురోగామి తత్త్వం : **ఎలగొండ రాములు** | 15 |
| 5 | శ్రీ నాగాస్త్ర వ్యంజకాలు – సామాజిక అంశాలు : **శ్రీమతి కొలిపాక అరుణ** | 20 |
| 6 | అభ్యుదయ కవితా రవి – అదృష్టదీపక్ : **డా॥జి. స్వర్ణలత** | 26 |
| 7 | డా॥గూటంస్వామి వచన కవిత్వంలో పురోగామి భావాలు: **పి. విజయ కుమార్** | 33 |
| 8 | దండోరా కవిత్వం – విశ్లేషణ : **భుక్య బాలోజీ** | 37 |
| 9 | ఆధునిక కవితా రూపం నానీలు : **గోదల బీరయ్య** | 44 |
| 10 | స్త్రీవాద కవిత్వం – నీలిమేఘలు – విశ్లేషణ : **డా॥ భాస్కర్ యాదవ్** | 50 |
| 11 | జానపద గేయాలు – పురోగామి తత్త్వం : **డా॥చింతనూరి కృష్ణమూర్తి** | 57 |
| 12 | రాయప్రోలు వారి గేయ కవిత్వము : **డా॥ మల్లుల వేంకట గంగాధరరావు** | 62 |
| 13 | గజల్ సాహిత్యం – సామాజిక వికాసం: **శ్రీపాద మహాలక్ష్మీ సత్యవతీ పేరమాంబ** | 65 |
| 14 | గజల్ సాహిత్య వీక్షణం : **డా॥ పి. విజయ కుమార్** | 72 |
| 15 | గోసంగి – ఒక చారిత్రక వర్తమానపు అభివ్యక్తి : **డా॥మోగంటి సుధామయి** | 78 |
| 16 | ఎస్జీడీలు : **కూకట్ల హనుమంతరావు** | 81 |
| 17 | ఆధునిక కవిత్వం ప్రక్రియలు – వచన కవిత్వం పరిశీలన : **జె. తిరుపతి** | 86 |
| 18 | యక్కలూరి శ్రీరాములు 'జలగండం' దీర్ఘ కవిత – సీమనీటి చైతన్యం: **జి.నాగేష్ బాబు** | 92 |
| 19 | జానపద గేయాలు : **రామారావు గంజికుంట్ల** | 99 |
| 20 | లలితగేయాంబుధి జొన్నవాడ రాఘవమ్మ : **డా॥ భీంపల్లి శ్రీకాంత్** | 103 |
| 21 | భారతదేశంలో స్త్రీ విమోచన ఉద్యమాలు : **జోసఫ్.కె** | 110 |

# విశ్వనాథ ఆంధ్రాభిమానం

ఎల్లూరి అప్పల సత్యనారాయణ
తెలుగు అధ్యాపకులు,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
నర్సీపట్నం,
విశాఖపట్నం జిల్లా.
చరవాణి: 92472 31382.

తెలుగు సాహితీ రంగంలో గౌరీ శంకర శిఖరంగా కీర్తి ప్రతిష్ఠల నందుకొన్న కవి కవి సమ్రాట్ విశ్వనాద సత్యనారాయణ.పద్యం, గేయం, కథ, నవల, నాటకము, విమర్శ ..........ఇలా సాహిత్య ప్రక్రియలన్నింటిలో తనదైన ముద్ర వేసుకొని శతాధిక గ్రంథ రచన చేసిన మహాకవి విశ్వనాథ విశ్వనాథ రచనల్ని 'ప్రగతి నిరోధక కవిత్వం'గా విమర్శిం చిన విమర్శకులు కూడా ఆయనను 'తెలుగువాడి గోల్డు నిబ్బు' గా ప్రశంసించారంటే ఆయన స్థాయి ఏపాటిదో తెలుస్తుంది.

19 వ  శతాబ్ది చివరి పాదంలో జన్మించి (10-09-1895) 20వ శతాబ్ది సాహిత్య సాంస్కృతిక రాజకీయ చైతన్యాన్ని ఆత్మభూతంగా తనలో నిలువరించుకొని 'సర్వధర్మ మూల బీజముగా సాహిత్య సృష్టిని చేపట్టిన కవి విశ్వనాథ.  భావకవిత్వోద్యమం, సంఘ సంస్కరణోద్యమం, జాతీయోద్యమాల ప్రభావంతో విశ్వనాథ తెలుగు సాహిత్యంలో నవ్య సంప్రదాయమనే మార్గంలో నడిచాడు.

ఆధునికాంధ్ర సాహిత్యంలో దేశభక్తి జాతీయాభిమాన సంబంధిగా, ఆంధ్రాభిమాన సంబంధిగా రెండు పాయలుగా ప్రవహించిందంటారు డా.సి. నారాయణరెడ్డి (ఆధుని కాంధ్ర కవిత్వము - సంప్రదాయములు - ప్రయోగములు) భారత జాతీయతను ప్రబోధించిన వారిలో చిలకమర్తి , దువ్వూరి, బసవరాజు వంటివారు కొందరే ఉండగా ఆంధ్రాభి మానమును వెల్లడించిన వారిలో రాయప్రోలు, విశ్వనాథ, కొడాలి, జాషువా, తుమ్మల వంటివారు ఎందరో ఉన్నారు. వీరిలో విశ్వనాథ వారు ఆంధ్రజాత్యభిమానము ను జాతి,దేశ, భాష, సంస్కృతి ఇత్యాది విషయములుగా వెలువరించినాడు. వాటిలో వర్తమాన కేంద్రముగా గత వైభవ స్మరణము, భవిష్యత్ కర్తవ్య ప్రబోధము ముఖ్య లక్ష ములు గా రచనలు చేశాడు.

ఆంధ్రప్రశస్తి, వేంగిక్షేత్రము, కొండవీటి పొగమబ్బులు తదితర రచనలలో విశ్వనాథ ఆంధ్ర జాత్యభిమానమును ప్రదర్శించారు. ఆ ప్రదర్శనలోని కొన్ని బావనలను పరిశీలించడమే ఈ వ్యాస ఉద్ధేశ్యము.

ఆంధ్రజాతి క్రీ,,పూ 1000 వ సంవత్సరం నాటి 'ఐతరేయ బ్రాహ్మణం'లో పేర్కొన బడిన జాతి. రామాయణ, భారత , భాగవతాది ఇతిహాస పురాణాదులలో ప్రస్తావించబడిన జాతి. మౌర్యుల కాలం నుండీ చరిత్రలో పేరెన్నిక గన్నజాతి. శాత వాహనుల కాలం నుండి నేటి వరకు తన ఉనికిని కాపాడుకుంటున్న జాతి.

అంతేకాదు ఆంధ్రజాతికి కొన్ని ప్రధాన లక్షణాలున్నాయి. భారత బాగవతాలు ఈ జాతికి జీవనాడులు.యావద్భారతా వనీ శిష్టాచారముల విషయంలో గురుస్థాన మిచ్చిన జాతి. విమర్శ మంచి చెడ్డలను ఎంచి చూపడంతో పాటు మార్గదర్శనం చేయాలి. అలాంటి ప్రౌఢ విమర్శనా పద్ధతి తన ఆత్మలో జీర్ణించుకొన్నట్టిది తెలుగు జాతి. ఒడ్డూ పొడుగు తూచి వేశారా అన్నట్లు అట్టే పొడు గూ కాక అలాగని పొట్టి కాకుండా ప్రామాణికంగా ఉండే జాతి తెలుగు జాతని అందుకే ఇది బ్రహ్మదేవునికి కూడ ఇష్టమైన జాతిగా విశ్వనాథ ఇలా పేర్కొన్నారు.

"భాగవతార్థమ్ము భారతార్థము జీవ
కోణమ్ములన్ కూర్చుకొన్నజాతి
మొనసి శిష్టా చారమునకు యావద్భార
తావనీ గురుపదంబైన జాతి
ప్రౌఢ విమర్శనా పద్ధతి సహజమ్మై
యాత్మ జీర్ణించుకొన్నట్టి జాతి
సర్వావయముల సవరణ తూచి చే
సిన యట్లు మానవుల్ మనెడి జాతి

అట్టి మూరెడు పెరిగెడు నదియు లేదు
అట్టి బారెడు దిగబడునదియు లేదు
సప్రమాణము గానైన జాతి వెనుగు
జాతి బ్రహ్మకు మిగుల నిష్టమగు జాతి"

రాజనీతిని వెలార్చడంలో తిమ్మరుసు, యుగంధరుని వంటి మంత్రులు, ప్రౌఢ క్లిష్టాక్షర గాన రహస్యా లెరిగిన కృష్ణదేవరాయులు తెనాలి రామకృష్ణుని వంటి కవీశ్వరులు మహాదాతృత్వ గుణము కలిగిన ధర్మప్పరావు, వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు వంటి వితరణ శీలులు, భారతముని ఉద్దేశించిన రసభావములను పండించగల కూచిపూడి,

పీఠ నాటకముల వంటి సంస్థలు ఆంధ్ర నాటిలో తప్ప ఇంకెక్కడా ఉండవంటూ
చెప్తాడు...............

ఒక్క తిమ్మరుసు నింకొక్క యుగంధరుం
డిట్టి మంత్రులు పుట్ట రెచటగాని
ఒక కృష్ణరాయలు నొక తెనాలి కవీంద్రుం
డిట్టి కవుల్ పుట్ట రెచటగాని
ఒక్క ధర్మప్పరా నొక వాసిరెడ్డియు
నిట్టి దాతలు పుట్ట రెచటగాని
ఒక సూచి పూడియు నొక పిదినాటక
మిట్టి సంస్థలు పుట్ట వెచటగాని

రాజనీతియు క్లిష్టాక్షర ప్రలీన
ప్రౌఢగాన మర్మజ్ఞత ప్రభు వితరణ
భరతముని గుండెలో చొచ్చి పట్టుకొన్న
ఇట్టి రసభావములు లేవ యెచటగాని - అని అంటాడు.

తెలుగువాడికి,తెలుగు భాషకి, తెలుగు ప్రకృతికి, తెలుగు నేలకి కొన్ని ప్రత్యేకతలు న్నాయి. వేద సంస్కృతాల గురించి వాదం చేయాలంటే తెలుగు వాడే చేయాలని సంస్కృత ఛందస్సుకు యతి ప్రాసలు ఉన్నా గాని తెలుగు యతి ప్రాసల కంటే విలక్షణ మైనవికావు. ఆ విలక్షణత కలిగి సంస్కృత ఛందస్సు చక్కగా కుదరాలంటే అది తెలుగు భాషలోనే సాగించాలని , ఎటువంటి కాలవిలంబనము లేకుండా ఋతువులు సక్రమం గా నడిచేది తెలుగు ప్రకృతిలేనే నని, సకల సస్యములను పండించగల సారవంతమైన నేల తెలుగు నేలయని విశ్వనాథ కీర్తిస్తూ శైవ వైష్ణవ, ద్వైత అద్వైత విశిష్టాద్వైత, బౌద్ధ మతాల వంటి విశిష్ట మత ధర్మాలకు నెలవైన తెలుగునేలకు సాటి వచ్చే నేల ప్రపంచ లోనే లేదంటాడు.

వేదముల్ సంస్కృత వాదముల్ చేసిన
తెలుంగువాడే చేయవలయు ననగ
సంస్కృతచ్ఛందస్సు చక్కగా సాగింప
తెలుగులోనే సాగవలయు ననగ
ఋతువుల పద్ధతి ఋజువుగా నుండగా
నొకతెల్గునాటనే యుండు ననగ

నిఖిల సస్యములు పండింపగా దగినట్టి
ధాత్రిలక్షణ మిందె తనరు ననగ
సర్వవేదాంతములకును జన్మభూమి

తూచి ముజాడు తాల్పు దస్తులకు దగిన
దన్ప్రమాణమ్ము చూపెంచి నట్టి నేల
తెలుగు ధాత్రికి ధాత్రిలో దీటుంగలదె?

ఈ అనంత మహాసృష్టిలో పుట్టడము,చావడము తప్ప పోయేటప్పుడు ఏమీ తీసుకుపోమన్న వేదాంతం ఆంధ్రుల నరనరాన జీర్ణించుకొన్నది. శిశువు జన్మించి విద్యాబ్యాసం చేసేటప్పుడే "ఓం నమ: " యని, "శివాయ:" అని "సిద్ధంనమ:" అని దైవ ప్రార్థన చేసి గాని 'అ' 'ఆ' లు నేర్చుకోము.ఇతర బాషలలో లేని శతక సాహిత్యంతో విద్యను నేర్చుకున్న జాతి మన ఆంధ్రజాతి. అంతేకాదు ఒక పాపమో దు:ఖమో సంభవించినపుడు దైవ స్మరణ చేసి ఆ దు:ఖాన్ని స్థిత ప్రజ్ఞతతో స్వీకరించే వేదాంత బావన కలిగిన మనుష్యులు తెలుగు వారొక్కరే. ఈ విశిష్టతలను కీర్తిస్తూ విశ్వనాథ ..........

మరియు అఆ లోం నమశ్శివాయ యటంచు
ప్రారంబమును జేయు బద్రజాతి
వ్రాసినవగు నక్షరాలెల్ల శివలింగ
ప్రదమాకృతుల్ సేయు బక్తజాతి
ఇతరు లెరుంగని శతకాలలో విద్య
మొదలు పెట్టించెడు ముక్తజాతి
ఒక పాపమో దు:ఖమో సంఘటించిన
దైవస్మరణచేయు తద్జ్ఞజాతి

ఈయనంత మహాసృష్టి నెచటొపుట్టి
పుట్టుటయు చచ్చుటయు తప్పబోవనపుడు
మొగి నిరంత మహాజ్ఞాన బుద్ధి బ్రతుకు
తెనుగువా రొక్కరే ధాత్రి మనుజులన్న ! అని అంటాడు.

'జగన్నాథ పండితరాయలు' వంటి సంస్కృత పండితుడు " ఆంధ్రత్వ మాంధ్ర బాషాచ నాల్పస్య తపస: ఫలమ్ " అని ఆంధ్రత్వము, ఆంధ్రబాష పూర్వజన్మల పుణ్య

ఫలంగాలబిస్తాయని ప్రస్తుతించాడు. దీనితో పాటు ఆంధ్రత్వాన్ని అనుభవిచడము , ఆంధ్రనేలలో ఐక్యంకావడమూ బహుజన్మలలో చేసుకున్న పుణ్యఫలాలు అంటాడు విశ్వనాథ

అలాంటి పుణ్యఫలాలో ఒకటైన తెలగుభాష పట్ల ఆంధ్రులు నిర్లక్ష్యం వహించడం మంచిదికాదని హితభోదచేస్తూ నడమంత్రపు సిరి వంటి ఇతర భాషల వెంటపడవద్దని ప్రబోదిస్తూ విశ్వనాథ ఆంధ్రుడంటే ఆత్మతత్త్వం అంతా తెలుగుకొన్న మహనీయుడని కీర్తిస్తాడు

బహుజన్మ కృతపుణ్య పరిపాకమునజేసి
ఆంధ్రుడై ధాత్రిలో నవతరించు
బహుజన్మ కృత పుణ్య పరిపాకమునజేసి
ఆంధ్రభాషకు మాటలాడుచుండు.
బహుజన్మ కృతపుణ్య పరిపాకమునజేసి
ఆంధ్రత్వ మన నిద్దియని యెఱుంగు
బహుజన్మ కృతపుణ్య పరిపాకమునజేసి
ఆంధ్రీమహామూర్తి నైక్య మొందు

వట్టి నడమంతరపుసిరి పట్టినట్టి
బాసలం గని మది భ్రాంతి పడకుమోయి
ఆంధ్రుడా! యాంధ్రుడనినంత నాత్మతత్త్వ
మఖిలము నెరుంగుటన్నదియ మని తెలియు (గుణం?)

పై విధంగా విశ్వనాథ ఆంధ్రాభిమానం జాతి పరంగా, భాషపరంగా, దేశ పరంగా, ప్రకృతి పరంగా ప్రస్తుతించబడి భావితరాలకు మార్గదర్శకంగా నిలిచింది.